జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..


WWW.DASHANEWS.COM
మంగళవారం 23 12 2025
సంపుటి 1 సంచిక 32
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195

విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)



## 26 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు

దశ, న్యూఢిల్లీ:భారతీయ రైల్వే టికెట్ ఛార్జీలు ఈ నెల 26 నుండి పెరగనున్నాయి. రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ పెంపు ఆర్డినరీ, నాన్-ఏసీ 4



## లవర్ మోసం తట్టుకోలేక ఆత్మహత్య...

మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం. 4



## ఘనంగా సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు

సిద్దపేట జిల్లా దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండాలో శ్రీ జగదాంబ, సంతు సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు 4



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

దశ, హస్తినాపురం

హస్తినాపురం నారాయణ ఉన్నత పాఠశాలలో భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పాఠశాల ప్రాంగణంలో జాతీయ గణిత దినోత్సవాన్ని 4వ పేజీలో

## ర్యాగింగ్ తో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.

దశ, నల్గొండ: జిల్లాలోని చర్లపల్లి గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం ఘటనలో ట్విస్ట్ జరిగింది. తోటి విద్యార్థినులు ర్యాగింగ్ చేయడం వల్లే శివాని ఆత్మహత్యాయత్నం చేసుకుందని తల్లి, బంధువుల ఆరోపణ. తన బిడ్డకు సరైన వైద్యం కూడా అందించడం లేదని.. అధికారులెవరూ పట్టించుకోవడం లేదని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. విచారణ చేసి, హాస్టల్ సిబ్బందిపై, విద్యార్థినులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు ఫిర్యాదు చేసారు.

# గ్రేటర్‌పై రేవంత్ గురి..



## ఫుల్ స్పీడ్‌లో రేవంత్ సర్కార్..
## ఎంఐఎం పార్టీతో దోస్తీ మరింత కలిసి వస్తుందని భావన
## పంచాయతీ ఎన్నికల గెలుపుతో.. గ్రేటర్ ఎన్నికలపై సీఎం దృష్టి..




"సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు గేర్ మారుస్తున్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వరకు కాస్త స్లోగా..నెమ్మదిగా వెళ్లినట్లు కనిపించిన ముఖ్యమంత్రి..ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నారు. వెంటనే పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి మూడు విడతల్లో పల్లెపోరును కంప్లీట్ చేశారు. మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుని ఇంకా ఫుల్ జోష్‌లోకి వచ్చారు. ఈ క్రమంలో రాజకీయంగా వేగంగా పావులు కదుపుతున్నారు.

దశ, హైదరాబాద్:
పొలిటికల్ ఈక్వేషన్స్‌ను తనకు అనుకూలంగా మార్చుకుంటూ.. ఒక్కో స్టెప్ ముందుకేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల గెలుపుతో.. గ్రేటర్ ఎన్నికలపై దృష్టి పెట్టారట సీఎం. తెలంగాణకు ఆర్థికంగానే కాదు.. రాజకీయంగా కూడా.. హైదరాబాద్ గుండె లాంటిది. అయితే హైదరాబాద్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీని కూడా గెలువలేకపోయింది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చిన తర్వాత..ఎమ్మెల్యేల మరణంతో వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించి.. గ్రేటర్‌లో రెండు సీట్లను తమ ఖాతాలో వేసుకోగలిగింది హస్తం పార్టీ. అటు పంచాయతీ పోల్స్, ఇటు రెండు బైఎలక్షన్లలో గెలుపు.. ఇదే ఊపుతో గ్రేటర్‌లో పాగా వేసేలా పావులు కదుపుతోంది కాంగ్రెస్ పార్టీ.రేవంత్ రెడ్డి ఇప్పటినుంచే గ్రేటర్ ఎన్నికలపై ఫోకస్ పెట్టారట. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం 150 డివిజన్లున్నాయి. అయితే పెరుగతున్న జనాభా.. నగర మిగతా 4వ పేజీలో



## పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక' ఆవిష్కరణ

దశ, హైద్రాబాద్ :
గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల విధులు, బాధ్యతలకు సంబంధించి సమగ్ర సమాచారంతో రూపొందించిన గ్రామ 'పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక'ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలకు సంబంధించి 292 పేజీలతో తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ పుస్తకాన్ని రూపొందించింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , జూపల్లి కృష్ణారావు , కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వాకిటి శ్రీహరి , మహమ్మద్ అజారుద్దీన్ , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి , ప్రభుత్వ అధికారులు ఉన్నారు. ఈ కరదీపికను ప్రభుత్వం గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు అందించనుంది.




## ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం

- హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి.
- గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని సూచన.

దశ, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం & అబ్దుల్లాపూర్ మెట్ మండలాల పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేడు గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నూతన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకంతో గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ ఆశయాలను గ్రామస్థాయిలో అమలు చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకంగా, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలే తమ కార్యాచరణగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పంజా విసురుతున్నచలి

### డేంజర్‌లో హైదరాబాద్ ఎయిర్
### రాష్ట్రంలో పంజా విసురుతున్న చలి



దశ, హైదరాబాద్:
తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది.అయితే,తెలంగాణలోనిమమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. హైదరాబాద్ నగరంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరింది.దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాలకు ముప్పుగా మారిన వాయు కాలుష్యం తాజాగా.. హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టింది. భాగ్యనగర వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 255కు చేరుకుని ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా బాలానగర్, 4వ పేజీలో




## ఈఏడాది పెరిగిన నేరాలు

- నాన్‌బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్‌గా రాచకొండను తీర్చిదిద్దాం
- 78 శాతం కేసులను పరిష్కరించాం: సీపీ సుధీర్ బాబు

దశ, హైదరాబాద్:
రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి. కమిషనరేట్ పరిధిలో మిగతా 4వ పేజీలో




## ముగిసిన రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన

- గవర్నర్ , ముఖ్యమంత్రి వీడ్కోలు

మిగతా 4వ పేజీలో

## సెంటిమెంట్ రాజకీయాలనే నమ్ముకున్న కేసీఆర్




### అంతర్గతంగా ఇబ్బంది పడుతున్న పార్టీకి జవసత్వం కల్పించాలని కేసీఆర్ నిర్ణయం..

దశ, హైదరాబాద్:
చాలాకాలం తర్వాత గులాబీ దళపతి కేసీఆర్ తెలంగాణ భవన్ కు వచ్చారు.. కొంతకాలంగా వరుస ఓటములు ఎదుర్కొంటూ.. అంతర్గతంగా కూడా ఇబ్బంది పడుతున్న పార్టీకి జవసత్వం కల్పించాలనికెసిఆర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రం నుంచి నేరుగా శనివారం రాత్రి నంది నగర్ వచ్చారు.. ఆ తర్వాత ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏ అంశాలపై సమావేశం నిర్వహిస్తామో గులాబీ పార్టీ ముందుగానే మీడియాకు లీకులు ఇచ్చింది. దానికి తగ్గట్టుగానే ఆ పార్టీ అనుకూల మీడియా డబ్బాలు కొట్టింది.సమావేశంలో కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ మాటలను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణ మిగతా 4వ పేజీలో

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..


# ముచ్చింతల్ సర్పంచ్‌గా కత్తుల సుభాష్ ప్రమాణం



❖ ముఖ్య అతిథులుగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**దశ, రాజేంద్రనగర్ :** శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముచ్చింతల్ గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన కత్తుల సుభాష్, వార్డు సభ్యులు ఈరోజు అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అభివృద్ధికి అండగా ఉంటాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కత్తుల సుభాష్, వార్డు సభ్యులు రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ముచ్చింతల్ గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.



## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



**దశ నడిగూడెం:** గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గణితంలో ప్లస్ మైనస్ ఈక్వల్ టు డివైడెడ్ బై వంటి గుర్తుల ఆకారంలో తోపాటు గణిత దినోత్సవం ఆంగ్ల అక్షరాల్లో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన రెస్పాండెంట్ బుస్సా మహేష్ మాట్లాడుతూ నిజజీవితంలో గణితం ఉపయోగం ఎంతో ఉందని విద్యార్థులు సులభతరంగా గణితాన్ని అవగాహన చేసుకోవాలన్నారు. గణితం ఉపాధ్యాయుడు సిరాజ్ సైదులు రాంబాబు వీర కుమారి రజియా లక్ష్మి మల్లికా భవాని నాగమణి సాజిదా స్వప్న శిరీష జ్యోతి విజయ నిషిత పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధియే నాధ్యేయం

❖ నూతన సర్పంచ్ సరోజినీ రంగయ్య



**దశ, నడిగూడెం :** పేద కుటుంబం లో పుట్టి సామాజిక వర్గానికి చెందిన నేను నేడు గ్రామ సర్పంచ్ స్థాయికి వచ్చాను కూలి పనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషిచే నేను ఒక గ్రామాన్ని అభివృద్ధి చేసే అంత భాద్యత నాకు గ్రామస్తులు ఇచ్చారు. నేను ఒక ఊరికి ప్రెసిడెంట్ నై గ్రామ బాగోగులో చూసుకుంటాను అని ఊహించలే అని కొత్తగా గెలుపొందిన సరోజినీ రంగయ్య ఆమె ప్రమాణ స్వీకారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణంలో అన్నారు.నాపై నమ్మకం తో నన్ను ముందుకు నడిపించి న గ్రామ ప్రజల కు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినదనలు తెలుపుకుంటూ గ్రామం అభివృద్ధి చేయడం లో పారిశుధ్యలో ప్రజల సమస్యలలో అన్నిటికి ఎటువంటి సమస్య లు లేకుండా ముందుకు నడిపిస్తానని వాగ్దానం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నూతన వార్డ్ నెంబర్లు నాయకులు మరియు గ్రామస్తుకు పాల్గొన్నారు.

## చిన్న గూడూరు మండల వ్యాప్తంగా సర్పంచ్ ల ప్రమాణస్వీకార కార్యక్రమం





**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు లోని 11 గ్రామ పంచాయితీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఆయా గ్రామాలలోనీ పంచాయితీ కార్యాలయాలలో సంబధిత గ్రామ స్థాయి అధికారులు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు పగిడిపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికయిన గుగులోత్ సుగుణమ్మ ఉపసర్పంచ్,వార్డు సభ్యులను గ్రామ స్పెషల్ ఆఫీసర్,కార్యదర్శి సంపత్ కుమార్,శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు,చిన్న గూడూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బత్తెం రమేష్,ఉప సర్పంచ్ గా గాడిపెల్లి జీవన్,వార్డు సభ్యులను ఎంపిఓ,కార్యదర్శి సోమన్న, ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు,కార్యక్రమానికి గ్రామంలోని ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి

❖ జి రామ్ జి ఉపాధి బిల్లును రద్దు చేయాలి: సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ



**దశ, నడిగూడెం:** కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినజి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లునుఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ బిల్లు కాపీలని దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఉన్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు.జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని ఆయన విమర్శించారు.

రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు.

2004 లో సిపిఎం వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం, వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాజీ వైఎస్ ఎంపిపి కొరట్ల శ్రీనివాస్ ఎస్కె లతీఫ్ బాబు, బీరవల్లి సుధాకర్ రెడ్డి ,సీతారాం రెడ్డి, అలంతుల కృష్ణయ్య, మల్లెల ఎంకన్న, కాసాని వినోద్, వీరబాబు కృష్ణ ,కళ్యాణ్, శ్రీను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రకృతి పరిరక్షణపై అవగాహనతో పాటు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. ఏరు రివర్ ఫెస్టివల్ ఉత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు జిల్లాలోని సహజ వనరులు అటవీ సంపద ఆధారంగా పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఫారెస్ట్ వాక్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతం కుటుంబ సభ్యులతో స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడపడానికి అనువైన మంచి పిక్నిక్ స్పాట్‌గా, అలాగే పర్యటించడానికి అద్భుతమైన సహజ ప్రదేశమని తెలిపారు. అడవులు, కొండలు, సెలయేర్లు, సహజ వృక్ష సంపద కలగలిసి ఉన్న ఈ ప్రాంతం భవిష్యత్తులో జిల్లాకు ప్రధాన పర్యాటక కేంద్రంగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి సహజ సుందర ప్రాంతాలను యువత పెద్ద సంఖ్యలో సందర్శించి, వాటి విశిష్టతను సమాజంలోని ఇతరులకు తెలియజేస్తూ పర్యాటకంగా అభివృద్ధి చెందే విధంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఫారెస్ట్ వాక్ సందర్భంగా పాల్గొన్న యువత అడవిలోని సహజ అందాలు, సెలయేర్లు, వెదురు గుంపులు, వివిధ రకాల పండ్లు, ఔషధ మొక్కలు, వృక్షజాలం, జీవ వైవిధ్యానికి సంబంధించిన అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అడవుల పాత్ర ఎంత కీలకమో ఈ వాక్ ద్వారా అవగాహన కలిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్ సిసి, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం





❖ గణిత బోధకుడు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లుకు ఉపాధ్యాయ బృందం సన్మానం

**దశ, మహబూబాబాద్:** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు, గణిత బోధకుడు,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును తోటి ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి సన్మానం చేసారు, అనంతరం మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ సాధారణ కుటుంబంలో జన్మించి స్వీయ కృషితో ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తగా ఎదిగారని,సంఖ్యల సిద్ధాంతం అనంత శ్రేణుల వంటి రంగాల్లో ఆయన చేసిన పరిశోధనలు గణిత ప్రపంచానికి గొప్పవరమన్నారు,ఆయన జీవితం విద్యార్దులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, హేమ, వీరేందర్, రాంబాబు, విద్యార్దులు, తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

❖ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**దశ నడిగూడెం :** ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నడిగూడెం మండల కేంద్రం ఎంపీడీవో ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కోదాడ పట్టణం లో దళిత మాదిగ యువకుడు కర్ల రాజేష్ ఎటువంటి పిటిషన్ లేకుండా ఇల్లీగల్ కస్టడీ లోకి తీసుకొని కర్ల రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అత్యాయత్నం కేసు నమోదు చేయాలని అలాగే మృతికి కారణమైన పోలీసులను సస్పెండ్ చేయాలని శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు మోలుగురి సైదులు మాదిగ , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింతవినయ్ బాబు మాదిగ, సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పందిటి నవీన్ కుమార్ మాదిగ , తెలంగాణ స్టూడెంట్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ఎంఆర్పిఎస్ ప్రచార కార్యదర్శి మోలుగురి రాజు మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు నూక పొంగు గురువయ్య, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు దున్న వంశీ, చాకిరాల గ్రామ శాఖ అధ్యక్షుడు మాతంగి జాను, ఆకాష్, నిఖిత్, రోహిత్ నమృత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి

❖ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

❖ జిల్లా ప్రజావాణికి 29 ఫిర్యాదులు

**దశ, ఇబ్రహీంపట్నం:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, (రెవెన్యూ), డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (29) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ- 06, ఇతర శాఖలకు - 23, మొత్తం 29 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాగా స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు





**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** శ్రీ రాగా స్కూల్‌లో సోమవారం జాతీయ మ్యాతమాటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కరెస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ ముందుగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు గణిత ప్రాధాన్యతను తెలియజేసే మోడల్స్, చార్ట్‌లు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం ప్రపంచ గణిత మేధావుల్లో ఒకరని వీరు భారత దేశాన్ని గణితం ద్వారా ప్రపంచంలోనే అత్యున్నతంగా నిలిపారని అంటూ గణితం జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే ఎన్నో వినూత్న కార్య క్రమాలను స్కూల్ లో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం శ్రీ రాగా స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత మాట్లాడుతూ రామానుజం గణిత శాస్త్ర పితామహుడు అంటూ వారు గణితంలో ఎన్నెన్నో అద్భుతాలు సృష్టించారని పేర్కొన్నారు. విద్యార్థులందరూ గణితంలో ఆసక్తి పెంచుకోవాలంటే వారి జీవిత చరిత్రను చదవాలని అన్నారు. అనంతరం యాజమాన్యం మ్యాథ్స్ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్ గా సర్వేశ్వర రావు, రాంబాబులు వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథ్స్ ఎగ్జిబిట్స్ లో బెస్ట్ ఎగ్జిబిట్స్ కు మేనేజ్మెంట్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్స్ అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వర రావు, రాంబాబు, మ్యాథ్స్ ఉపాధ్యాయులు భువన, కవిత, శ్రావణి, శోభా రాణి, రమేష్, మోహిత, సుష్మా, సుమా, అనూషా, అన్నపూర్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..



## మండల వ్యాప్తంగా పాలకవర్గాల ప్రమాణం

**దశ, మునగాల:** మునగాల మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా మునగాల మండల కేంద్రంలో నూతన సర్పంచి గా నల్లపాటి ప్రమీల తో ప్రత్యేక అధికారి మండల తాసిల్దార్ సరిత ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విధంగా మండల పరిధిలోని కృష్ణానగర్ లో బేతంలలిత, నారాయణగూడెంలో వెంకటేశ్వర్లు, ఆకుపాములలో విలసకవి వసుంధర, కొక్కిరేణిలో దాసరి శ్రీను, మాదారంలో ఆరే సురేందర్ రెడ్డి, జగన్నాధపురంలో బోల్డం యమునా, వెంకట్రాంపురంలో భూషి వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి గూడెంలో పాలకూరి రాములమ్మ, నరసింహాపురంలో వేమూరి సత్యనారాయణ, కోదండరాంపురం లో బొబ్బిలి లవణ, ముకుందాపురం లో కొల్లుపూరి రాములమ్మ, కలకోవలో మండవ వెంకటాద్రి, నేలమర్రి లో రామపంగు సుందరయ్య, రేపాలలో మొగిలిచర్ల సత్యనారాయణ, గణపవరంలో అమరబోయిన మట్టయ్య, బరాకత్ గూడెంలో చల్ల గురవయ్య, తాడ్వాయి లో కొలిశెట్టి రాంబాయమ్మ, విజయరఘపురం లో సుంకరి పిచ్చయ్య, నరసింహుల గూడెం లో కుంచం ఇందిరా, సీతానగరంలో బాదావత్ వీరయ్య లు సర్పంచులుగా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.



# కొలువు తీరిన కొత్త సర్పంచ్లు..





- సమన్వయంతో ముందుకెళ్తేనే అభివృద్ధి ..
- అభివృద్ధి ధ్యేయంగా గద్దెనెక్కిన సర్పంచులకు నేటితో మొదలవనున్న పరిపాలన బాధ్యతలు..

**దశ, అడ్డగూడూరు:** సోమవారం నాడు మండలంలోని 17 గ్రామపంచాయతీలలో కొత్త పాలకవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. నేటి నుండి వారికి అభివృద్ధి కోసం పలు సవాళ్లను ఎదుర్కొన్నారు. ఏదేమైనా నూతనంగా గెలిచిన సర్పంచులు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం ముందుకు అన్ని వర్గాలను కలుపుకొని పోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. కోటమర్తి గ్రామంలో నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పాశం విష్ణువర్ధన్ రావు అనంతరం గ్రామాభివృద్ధి కోసం మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామానికి సమస్యగా మారిన కోతుల బెడదను మరో రెండు నెలల్లో పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి చెందిన ఇరుగు సోమక్క గారికి పెన్షన్ వచ్చేంతవరకు తన సొంత డబ్బులు నెలకు ₹1000 ఇస్తానని మాట ఇచ్చారు. అలాగే గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతానని అభివృద్ధిలో అన్ని పార్టీలు తనకు సహకరించాలని కోరారు.

- అడ్డగూడూర్ - పూజారి వనజ
- చౌల్లరామారం - మందుల రేణుక
- చిర్రగూడూర్ - చిత్తలూరి సోమనారాయణ
- మానాయకుంట - దేశబోయిననాగయ్య
- కంచనపల్లి - చెడే అంబేద్కర్
- ధర్మారం - మేకల మేరీ
- లక్ష్మీదేవి కాలువ - రమాదేవి
- గట్టుసింగారం - ఉపేంద్ర
- జానకిపురం - అనిత
- చిన్న పడిశాల - పూజారి సులోచన
- బొడ్డుగూడెం - చుక్క బాబు
- డి.రేపాక - శ్రీకాంత్
- వెల్దేవి - రాచకొండ రమేష్
- అజీంపేట - లింగస్వామి
- కొండం పేట - గొలుసుల లక్ష్మి
- గోవిందపురం - బాలశౌరి లు ప్రమాణ స్వీకారం చేశారు.



## ప్రజలకు అందించిన సేవలే శాశ్వతం

- పారదర్శకమైన పాలన అందించి ప్రజలమెప్పు పొందండి
- బాధ్యతాయుతమైన పాలన అందిస్తేనే గుర్తింపు
- పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఎమ్మెల్యే

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందించిన సేవలు, చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలిచిపోతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం మండలంలో విద్యానగర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన నూతన పాలకవర్గం ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని కోరారు. గ్రామంలో సామాజిక సమతుల్యత ఐక్యతను కాపాడుకోవడం పాలకవర్గ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పారిశుధ్యం తాగునీటి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో పని చేస్తేనే ప్రజాప్రతినిధులకు శాశ్వత గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో పాలకవర్గం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, సర్పంచి భూక్య శాంతి శ్రీ, ఉప సర్పచి వాసిరెడ్డి మురళి, నూతన వార్డు సభ్యులు, స్థానికులు అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ జస్టిస్‌తో సత్వర పరిష్కారాలపై వినియోగదారుల అవగాహన సదస్సు



- ఈనెల 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం

**దశ, ఓయూ:** డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా, ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లాలో వినియోగదారుల అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆహార-పౌరసరఫరాల & వినియోగదారుల వ్యవహారాల శాఖ, ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజ్ మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CATCO) సంయుక్తంగా నిర్వహించాయి. "డిజిటల్ జస్టిస్ ద్వారా సమర్థవంతమైన, సత్వర పరిష్కారాలు" అనే అంశంపై మాట్లాడిన నిపుణులు, జాగో భారతి యాప్ మరియు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (1915/8800001915) ద్వారా 17 భాషల్లో వినియోగదారులు తమ సమస్యలను నమోదు చేసి త్వరితగతిన పరిష్కారం పొందవచ్చని వివరించారు. ఈ సదస్సుకు లా కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. ఎన్. రాంప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ సి. పార్థసారథి IAS ఆన్‌లైన్ మోసాలు, ఈ-కామర్స్ మోసాలపై వినియోగదారులను


- త్వరలో రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలు
- 2016 నాటి పాత నిబంధనలను రద్దు
- వాటి స్థానంలో జీవో నంబర్ 252తో కొత్త ఉత్తర్వులు

దిశ, డైనమిక్ బ్యూరో : రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, 'తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జీవో నంబర్ 252ను ఇవాళ సీఎస్ కె.రామకృష్ణా రావు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం రాష్ట్రస్థాయి (SMAC), జిల్లాస్థాయి (DMAC) అక్రిడిటేషన్ కమిటీల పదవీకాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా అక్రిడిటేషన్ కార్డు, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు ఇవ్వనున్నారు. మీడియా కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మాత్రమే ఉపయోగపడతాయని జీవోలో పేర్కొన్నారు.

డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు..

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రిడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరునెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్ఠంగా 10 కార్డులు మాత్రమే



ఎలిజిబిలిటీ క్రైటీరియా..
- న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. PRGI రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
- ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ చానళ్లు 50% వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ చానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.
- జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి.
- నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

ఫ్రీలాన్స్ అండ్ వెటరన్ జర్నలిస్టులు..

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతోపాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

కమిటీల నిర్మాణం..
- రాష్ట్ర కమిటీ (SMAC): మీడియా అకాడమీ చైర్మన్‌గా, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.
- జిల్లా కమిటీ (DMAC): జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

నిబంధనలు ఉల్లంఘన జరిగితే..

అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250

అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయ నిపుణులు వినియోగదారుల హక్కులు, సైబర్ భద్రత, వైద్య నిర్లక్ష్యం (మెడికల్ నెగ్లిజెన్స్), ఆహార కల్తీలు మరియు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న విద్యార్థులు మరియు ప్రతినిధులకు పాల్గొనిన సర్టిఫికెట్లు అందజేశారు.




## గణిత శాస్త్రంపై పట్టు సాధించాలి

- మోడ్రన్ ఇఖ్రా స్కూల్ అధినేత షేక్ అబ్దుల్ బాసిత్
- మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ అధినేత షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ మనిషి జీవితానికి గణిత శాస్త్రానికి విడదీయరాని సంబంధం ఉందని అలాంటి గణిత దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయి గణిత శాస్త్రవేత్త రామానుజన్ సేవలను గుర్తు చేసుకుంటూ గణితాన్ని మానవాళికి మరింత ఉపయోగకరంగా ఉండేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. గణిత శాస్త్రము పై పట్టుసాధించడం ద్వారా మీగతా సబ్జెక్టులు బాగా రాణించగలరని తెలిపారు. అర్థమైతే గణిత కన్న సులభైమైన సబ్జెక్టు లేదని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు గణిత శాస్త్రంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన సేవలను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, గణిత ఉపాధ్యాయురాళ్ళు ,నాజియా సుల్తాన నస్రత్, శీరిషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

- రామానుజన్ సేవలు చిరస్మరణీయం


**దశ, రాజేంద్రనగర్ :** మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని బాబుల్ రెడ్డి నగర్‌లోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎస్. వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలు, క్విజ్ పోటీలు, సంఖ్యలతో కూడిన వినోదాత్మక ప్రయోగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రోబో తరహాలో విద్యార్థులు ప్రశ్నలకు సమాధానాలు చెప్పే విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యఅతిథి ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా, గణితం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి ఆసక్తిని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు వారి మేధస్సుకు నిదర్శనమని ప్రశంసించారు.ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రపంచ గణిత శాస్త్ర రంగంలో రామానుజన్ చేసిన కృషి అసమానమైనదని, ఆయన జీవితం విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. తార్కిక ఆలోచనా శక్తిని పెంచే గణితాన్ని నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు.



## జిహెచ్ఎంసి కి 8 కిలోమీటర్ల పరిధిలోని ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 24% పెంచాలి

- టీజీవో, టిఎస్ పిఆర్టియు ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

**దశ, ఇబ్రహీంపట్నం:** ఇటీవలే విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధికి చుట్టుపక్కల 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పరిసరా ప్రాంతాల ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, 24% ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ) మంజూరు చేయాలని జీఓ ఎంఎస్ నెం. 53 ఆర్థిక (హెచ్ఆర్ఎం. IV) శాఖ, 11 జూన్ 2021న తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) టిఎస్, ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), సంగీత, డిఆర్ఓ ద్వారా రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే రామారావు, పిఆర్టియు టిఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు సామల మహేందర్ రెడ్డి, కొనగారి కృష్ణారెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల ప్రెసిడెంట్ సుధాకర్, పెద్దమారు రాఘవేందర్, శాంతి, సైదమ్మ, రాకేష్, నాగేశ్వరావు, మసూద్ అలీ, జగన్మోహన్ గుప్తా, ఎనిమిది మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





రాయపోల్ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న అచ్చన మమత శ్రీశైలం



పోల్కంపల్లి సర్పంచ్ గా ప్రమాణస్వీకారం అనంతరం ఫైల్ పై సంతకం పెడుతున్న కొండల్ గౌడ్.



## గ్రామాలలో కొలువుదీరిన నూతన సర్పంచ్‌లు

- ప్రశాంతంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్

**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండలంలో గల 14 గ్రామ పంచాయతీలలో తుర్కగూడ గ్రామపంచాయతీ మినహా, 13 గ్రామ పంచాయతీలలో గెలుపొందిన సర్పంచ్లు, వార్డ్ మెంబెర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారంలో భాగంగా రాయపోల్ సర్పంచ్ గా అచ్చన మమత శ్రీశైలం, ముకునూర్ సర్పంచ్ గా సన్నాయిల శిల్ప ప్రేమ్ కుమార్, దండుమైలారం సర్పంచ్ గా ఈదులకంటి నరేష్ గౌడ్ (లచ్చి), పోల్కంపల్లి సర్పంచ్ గా గుండ్ల కొండల్ గౌడ్, నేర్రపల్లి సర్పంచ్ గా ఓర్సు హేమలత శ్రీహరి, నాగన్ పల్లి సర్పంచ్ గా భర్తల యాదయ్య, ఉప్పరిగూడ సర్పంచ్ గా బోసుపల్లి శ్రీవేణి నందకుమార్, పోచారం సర్పంచ్ గా తాళ్ళపల్లి వెంకటేష్ , కర్ణంగూడ సర్పంచ్ గా వంగేటి చిన్న తిరుమల్ రెడ్డి, చర్లపటేల్ గూడ సర్పంచ్ గా కాలే గణేష్, కప్పపహాడ్ సర్పంచ్ గా బింగి గీత రాములు, తులేకలాన్ సర్పంచ్ గా సామ అశ్విని రవీందర్ రెడ్డి, ఎలిమినేడు సర్పంచ్ గా మంద యాదమ్మ లు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..





## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**మొదటి పేజీ తరువాయి**

ఎంతో ఉత్సాహంగా మేధో స్ఫూర్తితో జరుపుకున్నారు. జ్ఞానం మరియు జ్ఞానోదయానికి ప్రతీకగా ప్రముఖులచే ఘనంగా దీపం వెలిగించే కార్యక్రమంతో కార్యక్రమం ప్రారంభమైంది. "గణిత మానియా" అనే ప్రత్యేక విభాగం గణిత పట్టికలు, గణిత క్విజ్, గణిత కార్యకలాపాలు, గణిత రంగోలి మరియు గణిత ఫ్యాన్సీ దుస్తుల పోటీలు వంటి వివిధ ఆకర్షణీయమైన కార్యకలాపాలతో ప్రేక్షకులను ఆకర్షించింది. వివిధ తరగతుల విద్యార్థులు చురుకుగా పాల్గొని వారి సృజనాత్మకత, విశ్వాసం మరియు సంఖ్యా నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు శారద, అనిల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ విజయ లక్ష్మి, శిల్ప, ఏ డి ఈ శ్రీదేవి, ఏ .ఓ .ఎస్ రాజేష్ , కరుణాకర్ , జోన్ కోఆర్డినేటర్లు శరత్, గాయత్రి, R&D శుభరంజని & మహేశ్వరి ప్రతినిధి, జీఎం గోపాల్ రెడ్డి , ఏ జి ఎం హేమెంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్ పాల్గొన్నారు,



## 26 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు

**దశ, న్యూఢిల్లీ:** భారతీయ రైల్వే టికెట్ ఛార్జీలు ఈ నెల 26 నుండి పెరగనున్నాయి. రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ పెంపు ఆర్డినరీ, నాన్‌ఏసీ, ఏసీ క్లాసుల ప్రయాణికులపై భారం మోపనుంది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కిలోమీటర్లు దాటి ప్రయాణించే వారికి కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, 215 కిలోమీటర్లలోపు ప్రయాణించే ఆర్డినరీ క్లాస్ ప్రయాణికుల టికెట్ ఛార్జీలలో ఎటువంటి మార్పు ఉండదు. నాన్‌ఏసీ మరియు ఏసీ క్లాసుల్లో, కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున టికెట్ ధర పెరుగుతుంది. నాన్‌ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు అదనంగా 10 రూపాయల భారం పడనుంది.

## ఈఏడాది పెరిగిన నేరాలు

**మొదటి పేజీ తరువాయి**

ఈ ఏడాది 21,056 కేసులను (78 శాతం) పరిష్కరించాం. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశామని సీపీ సుధీర్ బాబు అన్నారు.అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి., 20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్గా రాచకొండను తీర్చిదిద్దాం" అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. ఈ యేడాది 579 కిడ్నాప్ కేసులు, 1224 పోక్సో కేసులు, దోపీడి కేసులు 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీలు 589, వాహనాల చోరీలు 876, సాధారణ చోరీలు 1,161, హత్యలు 73, అత్యాచారాలు 330, వరకట్నం మరణాలు 12, గృహ హింస కేసులు 782 నమోదయ్యాయని అన్నారు.


## పంజా విసురుతున్నచలి

**మొదటి పేజీ తరువాయి**

సనత్ నగర్, జీడిమెట్ల, మల్లాపూర్ వంటి పారిశ్రామిక, రద్దీ ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా ఉంది. రాత్రిపూట రాష్ట్ర వ్యాప్తంగా 4.5 నుంచి 11.12 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో ఉదయం 8గంటల తరువాతే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు. చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రి, ఉదయం వేళ్లలో బయటకు రావొద్దని వైద్య నిపుణులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో కూడా ఈ ఏడాదిలోనే అత్యంత చలితీవ్రత నమోదైంది. నగరంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీలుగా ఉన్నప్పటికీ.. జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇది ఇంకా తక్కువగా ఉంది. శేరిలింగంపల్లిలో 7.8డిగ్రీలు, మల్కాజిగిరి ప్రాంతంలో 8.3 డిగ్రీలు, రాజేంద్ర నగర్ ప్రాంతంలో 9.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## లవర్ మోసం తట్టుకోలేక ఆత్మహత్య

### మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం



**దశ, హైదరాబాద్:** ప్రేమించిన వ్యక్తి పెళ్లికి నిరాకరించాడని బాధతో హైదరాబాద్ శివారులో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న తమ కుమార్తె మరణాన్ని ఆ తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ మధ్య పోలీసుల వరకు వీళ్ల పంచాయితీ వెళ్లింది. ఇప్పుడు ఏకంగా కుమార్తె తమ కళ్ల ముందు లేకపోయే సరికి తట్టుకోలేకపోతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్మాస్‌గూడ ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీలో ప్రేమ విఫలమై విహారిక అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. అంబాదళ అశోక్,రూపకు ఇద్దరు పిల్లలు. అందులో ఒకరైన విహారిక బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. స్థానికంగా ఉండే జై కిషోర్‌ను కొన్ని సంవత్సరాలుగా విహారిక ప్రేమిస్తున్నారు. అతను కూడా ఓకే చెప్పాడు. ఇన్ని రోజులు సాఫీగా సాగిన ప్రేమ కథలో చీలకలు వచ్చాయి. ఈ నెల 17న ఇద్దరూ కనిపించకుండా పోయారు. కంగారుపడిన విహారిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. ఒకరు రోజు తర్వాత అంటే డిసెంబర్ 18న ఇద్దరూ ఇంటి దగ్గర ప్రత్యక్షమయ్యారు. విహారికను తీసుకొచ్చిన కిషోర్ ఇంట్లో అప్పగించాడు. ప్రేమ గురించి తెలిసిన ఆమె తల్లిదండ్రులు పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చారు. వద్దని కిషోర్ అన్నట్టు సమాచారం. తాను మోసపోయినట్టు భావించిన విహారిక బ్రేకప్ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు విహారిక ఇంటికి వచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కళ్లముందే ఆడుతూపాడుతూ తిరిన కుమార్తె ఇలా ఆత్మహత్య చేసుకోవడాన్ని కన్నవాళ్లు తట్టుకోలేకపోతున్నారు.

# గ్రేటర్‌పై రేవంత్ గురి..

**మొదటి పేజీ తరువాయి**




విస్తరణ.. ఇప్పటికే మెర్జ్ అయిన మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల జనాభాను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటుంది రేవంత్ సర్కార్. ఔటర్ రింగ్ రోడ్ వరకు..గ్రేటర్‌ను విస్తరించాలని డిసైడ్ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 300 డివిజన్లు కానున్నాయి. ఈ డివిజన్ల ఏర్పాటు కూడా తుది దశకు చేరుకుంది. డివిజన్ల ఏర్పాటు పూర్తవగానే.. రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిచేసి.. ఎన్నికలకు వెళ్లాలనేది రేవంత్ రెడ్డి వ్యూహం అంటున్నారు.ఇంతలోపు గ్రేటర్ అభివృద్ధి ఫోకస్ చేస్తూ.... ఎన్నికలకు వెళ్లాలన్నది రేవంత్ ఆలోచనగా కనిసిస్తోంది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ కావడం..సమ్మిట్ లో వచ్చిన 5 లక్షల కోట్ల పెట్టుబడులను ఎక్స్‌పోజ్ చేసుకోవాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందట. మెట్రో విస్తరణ, ముఖ్యంగా పాతబస్తీకి మెట్రో..ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్ డెవలప్ మెంట్ కారిడార్..ఇలాంటి అంశాలపై రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. దీంతో నగరవాసుల్లో కాంగ్రెస్‌పై పాజిటివిటి పెరిగిందని భావిస్తున్నారట కాంగ్రెస్ లీడర్లు. దీంతో పాటు వచ్చే నెలలో దావోస్ పర్యటనతో సీఎం రేవంత్ పెట్టుబడులు తీసుకొస్తారని అంచనా వేస్తున్నారు.ఇక ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ పాలక మండలి పదవి కాలం ముగుస్తుండటంతో..జనవరి నెలాఖరులో గ్రేటర్ నగారా మోగించాలని రేవంత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు టాక్. ఇక అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమం ఇవన్నీ ఒక ఎత్తు అయితే..ఎంఐఎం పార్టీతో దోస్తీ మరింత కలసి వస్తుందని భావిస్తోందట అధికార పార్టీ. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల్లో ముస్లిం ఓట్లు తమకు కన్వర్ట్ కావడంతో పాటు..ఎంఐఎంతో కలిసి గ్రేటర్ పీఠాన్ని సొంతం చేసుకోవచ్చనేది రేవంత్ ఈక్వేషన్ అంటున్నారు.ఒకవైపు పంచాయతీ ఎన్నికల్లో గెలుపు, జూబ్లీహిల్స్‌లో విక్టరీ, గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌తో.... ఇదే సరైన సమయంగా భావిస్తున్న రేవంత్ రెడ్డి.... గ్రేటర్‌తో పాటు.. మరికొన్ని కార్పొరేషన్, మున్సిపాలిటలను కైవసం చేసుకోవాలని ఎత్తులు వేస్తున్నారట. ఆ తర్వాత..ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలన్నది ముఖ్యమంత్రి ఆలోచనగా చెబుతున్నారు. రేవంత్ గ్రేటర్ వ్యూహం ఎంత వరకు వర్కౌట్ అవతుందో చూడాలి



## ముగిసిన భారత రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన.

**దశ, హైదరాబాద్:** భారత రాష్ట్రపతి హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సెంటిమెంట్ రాజకీయాలనే నమ్ముకున్న కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్రం పాలిట శాపం అని కెసిఆర్ వ్యాఖ్యానించారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వివక్షకు గురైందని ఆరోపించారు. పాలమూరు జిల్లాకు రావాల్సిన నీళ్లు ఇప్పటికీ రావడంలేదని.. పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు 174 టీఎంసీల నీళ్లు రావాలని, కానీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఆర్సీ యాక్ట్ ప్రకారం కూడా అదే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వాస్తవానికి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల కోణంలో మాట్లాడితే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ ఎప్పుడైతే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటే.. తెలంగాణ రాష్ట్రానికి అతిపెద్ద అన్యాయమని కెసిఆర్ అనడంతో ఒక్కసారిగా చర్చ మొదలైంది.గులాబీ పార్టీ మొదటి నుంచి కూడా సెంటిమెంట్ రాజకీయాలను మాత్రమే నమ్ముకుంది. 2014, 2018 ఎన్నికల్లో సెంటిమెంట్ రగిలించి అధికారాన్ని దక్కించుకుంది. 2023లో ఈ పాచిక పారలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో స్వయంగా కేసీఆర్ వచ్చి ప్రచారం చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఆ పార్టీ చరిత్రలో తొలిసారిగా 0 ఎంపీ సీట్లను దక్కించుకుంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. అంతకుముందు జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ దారుణమైన ఫలితాలను చవిచూసింది. పంచాయతీ ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ అనుకున్న స్థాయిలో స్థానాలు రాలేదు. మరికొద్ది రోజుల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో గులాబీ దళపతి రంగంలోకి వచ్చారు. భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు.



ముభారస్పూర్‌లో..



మల్లేశంపల్లిలో..

## ఘనంగా సర్పంచ్‌ల, ఉసర్పంచ్, వార్డు మెంబర్‌ల ప్రమాణస్వీకరాలు

**దశ, దౌల్తాబాద్:** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామల్లో ఘనంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల ప్రమాణస్వీకారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా పదవులకు ప్రమాణస్వీకారాలు చేసి పదవీ అధికారుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ముభారస్పూర్ గ్రామంలో కానుగుల విజయ స్వామి సర్పంచ్ గా పదవీ స్వీకరణ చేయగా... కొంగరి రాజు ఉపసర్పంచ్ గా ప్రమాణం చేశారు. అదే విధంగా వార్డు మెంబర్లు కూడా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు హాజరై నూతనంగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ముభారస్పూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.

**మల్లేశంపల్లిలో...**

మల్లేశంపల్లిలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారత్సోవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గణేష్, వార్డు మెంబర్ రమేష్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం. పాలకవర్గం సమిష్టిపని చేసి జిల్లాలోనే గ్రామానికి మంచి పేరు తీసుకువస్తాం అన్నారు.



## గుండంరాజుపల్లిగ్రామ సర్పంచ్‌గా గునిగంటి కమలాకర్ ప్రమాణ స్వీకారం

*గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందడుగు*

*ప్రజాసేవలో కొత్త అధ్యాయం*

**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా గునిగంటి కమలాకర్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మార్వో సంపత్ చేతుల మీదుగా కమలాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పండుగ వాతావరణాన్ని సృష్టించారు.

**ప్రజల నమ్మకానికి ప్రతీకగా కమలాకర్......**

యువ నాయకుడిగా గ్రామ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన గునిగంటి కమలాకర్, ప్రజల నమ్మకంతో సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. గ్రామాభివృద్ధి కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడిగా కమలాకర్‌కు మంచి పేరు ఉంది. ఆయన ప్రమాణ స్వీకారం చేయగానే గ్రామస్తులు గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు

**దశ, దౌల్తాబాద్ :** సిద్దపేట జిల్లా దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండాలో శ్రీ జగదాంబ, సంతు సేవాలాల్ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బంజారా సమాజ ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. సేవా భావం, సమానత్వం, ఐక్యతతో కూడిన జీవన విధానాన్ని ఆయన జీవితంతో చూపించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ముఖ్యంగా గిరిజన, బంజారా తండాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాములు, తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ బండారు లాలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల మల్లేశం,లలిత కృష్ణ, అన్నారెడ్డిగారి సంపత్ రెడ్డి,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్,పంచమి రామస్వామి, గూగులోత్ రవి,మద్దెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.